
# ప్రవక్త

పులిపాక శ్రీరామచంద్రమూర్తి






"నేను వెళ్ళి పోవాల్సిందేనా?" అడిగిందామె

"అవును.... నీతో కాపురం చెయ్యడం నాకిష్టంలేదు" అన్నాడు తను.

"కాని నాకు ఇష్టమే"

"నాకు ఇష్టం లేదు. అందుకని వాదన మానేసి వెళ్ళిపో"



"మీ మనసు మరదా?"

"మారదు, మారదు, మారదు"

"సరే, మీకంత ఇష్టంలేనప్పుడు ఇక్కడుండటం అనవసరం.... నేనే వెళ్తాను.... మరి అమ్మాయి సంగతేమిటి!

"దాని ఇష్టం ఎవరి దగ్గర ఉండదలుచుకుంటే వాళ్ళ దగ్గర ఉండొచ్చు...."

"అది నా దగ్గరే ఉంటుంది" అందామె

"దాని ఇష్టం... నాకేం నష్టంలేదు...."

"మీ మనసు ఇంత కఠినంగా ఎందుకు మారిపోయింది?"

"కారణం నువ్వే" అన్నాడ తను.


"నేనుకాదు మీరే... మీరే ఏదో అనుమానాలు, అపోహలు పెంచుకుని అందరూ మిమ్మల్నే ఆడిపోసుకుంటున్నారని భ్రమ పడి, భయపడి నన్ను వెళ్ళగొడుతున్నారు...."

"అవును నీ వల్ల నాకు చెడుపేరు వస్తోంది"

"ఏవిటా చెడుపేరు?"

"చెప్పను. నీకు చెప్పాల్సిన అవసరం నాకులేదు" అన్నాడతను చిరాకుగా.

ఆమె మెల్లిగా పెదాలు విడీవిడకుండా నవ్వింది. ఆ నవ్వు చూసే సరికి అతనికి మండుకొచ్చింది.



"ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా ఆఖరికోరిక ఏమిటని అడుగుతారట నాకు కారణం చెప్పండి."

"నాకు కారణం చెప్పండి."

"నేను చెప్పను...."

"ఎందుకు చెప్పనంటున్నారో నాకు తెలుసు. ఎందుకంటే అసలు కారణం అంటూ ఏమీలేదు...."

"ఊరికే వాదించకు. బైటికి నడువ్"

ఆమె ఇక మాట్లాడలేదు. ఇవాళ్టి నుంచి తనూ, తన కూతురు ఒంటరిగా సమాజం దూషణ తిరస్కారాలకు తట్టుకుంటూ బతకాలనే కఠోర వాస్తవం ఆమెకి మింగుడు పడటంలేదు.

ఎందుకీ మనిషి ఇలా మారిపోయాడు?

"తను సరే, పగలంతా కాలేజీలో పని.... ఇంటికొచ్చాక పని, నిద్ర ఏదోరకంగా కాలక్షేపం అవుతుంది. కాని కూతురు సంగతేవిటి? తల్లీ తండ్రీ పోట్లాడుకుంటున్నారు, విడిపోతున్నారు, ఇక తను అమ్మతోనే ఉండాలి... అనే చేదు నిజానికి తట్టుకోగలదా? తండ్రి వదిలేశాడని తెలిస్తే రోడ్డుమీద పోకిరీ కుర్రాళ్ళు వదిలిపెడతారా? ఏదో ఒక రకంగా మచ్చిక చేసుకుందామని చూడరూ? వాళ్ళ కళ్ళు తనవైపు తిరిగితే.... రోజా వాళ్ళ బాధ భరిస్తూ గడ పడం చాలాకష్టం.. ...

నాలుగు రిక్షాలు వచ్చాయి.

టీవీ నేనే కొన్నాను.... తీసుకెళ్ళు.... ఒరే అబ్బాయ్ టీవీ జాగర్తగా పెట్టు... డబుల్ కాట్‌తో అవసరం ఏం లేక పోయినా అది తను చేయించిందే... తీసుకెళ్ళ, డ్రస్సింగ్ టేబుల్‌తో ఆయనకి అవసరం ఏంలేదు.... తీసుకెళ్ళు.... కుర్చీలు, సోఫా తను చేయించినవే..... తీసుకెళ్ళు.... వంట సామగ్రిలో ఒక్క మంచినీళ్ళకుండ తప్ప అన్ని తను స్వయంగా కొన్నవే... ఎంత రాద్ధాంతం చేసినా భర్త భర్తే... నాలుగు గిన్నెలు ఉంచివెళ్ళు.... వెధవ ఆడమనసు కఠినంగా ఉండాలని ఎంత ప్రయత్నించినా ఉండి చావదు. బల్ల, కుర్చీ మాత్రం ఆయన చేయించినవే... ఉంచేసేయ్.... రేడియో తను కొన్నదే... తీసుకెళ్ళు...

చెరొకచోట ఉద్యోగం చేస్తూ ప్రతినెలా కొంత డబ్బు మిగిల్చి సంసారానికి కావాల్సిన వస్తువులన్నీ సమకూర్చుకున్నారు. ప్రతి వస్తువూ ఎంతో కష్టపడి అమర్చుకున్నదే, ఇవాళ ఇదినాది, అది నీది అని కొట్టుకోవడం అనవసరం. ఇద్దరూ కష్టపడి సమకూర్చుకున్న వాటిని విడదీయడం ఆత్మహత్యాసదృశం...' కాని తప్పడంలేదు, ఏదో ఆశ... ముఖ్యమైన వస్తువులన్నీ తీసుకెళ్తే నన్నా మారతాడేమోనని....

సామాను రిక్షాల్లోకి ఎక్కింది. ఆమె కూతుర్ని వెంట బెట్టుకుని వేరే రిక్షాలో కూర్చుది. చివరిసారి భర్తనుచూసి కన్నీళ్ళు పెట్టుకుంది.

"మేం వెళ్తున్నాం...."

"సరే, వెళ్ళండి"

"మామూలుగా అయితే మేం వెళ్ళొస్తాం అనాలి. మీరు వెళ్ళిరండి అనాలి."

అతను ఏం మాట్లాడకుండా తలొంచుకుని నిలబడ్డాడు. మొహంలో అపరాధ భావం ఉంది. అతను కాసేపట్లోపేల బోయే బాంబులా, నదిలోంచి చీలిపోయిన పాయలా, ఘనీభవించిన కన్నీటిబొట్టులా ఉన్నాడు. భార్యని, కూతుర్ని వెళ్ళగొడుతున్నందుకు ఆనందంగా ఉండవలసిన వాడు అల లేదు. ఉరి శిక్షపడిన అమాయకుల్ని తప్పనిసరిగా ఉరి తీయాల్సి వచ్చినప్పుడు తలారి ఉండే విధంగా ఉన్నాడు. "మీ ఆరోగ్యం జాగర్త... గడ్డం పెంచుకుని సిగరెట్లు కాలుస్తూ బార్ల చుట్టూ తిరక్కండి... మీకు హోటల్ భోజనం పడదు. ఇంట్లోనే వంటచేసుకోండి... స్పేర్ సిలిండర్, పాత గాస్‌స్టౌవ్ ఉంచే వెళ్తున్నాను. ఎప్పుడన్నా మమ్మల్ని చూడదలుచుకుంటే రండి... నేనేం భోజనంలో విషం కలిపి పెట్టను... వస్తాను"

అతను కూతురి మొహంలోకి చూశాడు. పన్నెండేళ్ళు ఉంటాయేమో అమ్మాయికి. ఒక మనిషి మీద విపరీతమైన విశ్వాసం అభిమానం పెంచుకుని, ఏదో విచిత్ర పరిస్థితిలో అవి రెండూ పోగొట్టుకున్న దానిలా ఉంది. అమ్మాయి మనసులో ఏం ఉందో అర్థంకాలేదతనికి. రోజూ తల్లీ, తండ్రి తగాదాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు చూసి చూసి మనస్సు పాషాణంగా మార్చుకుంది. అతి చిన్న వయస్సులో అతి పెద్ద దెబ్బ తగలడం వల్ల ఒకరకమైన నిర్లిప్తంగా నవ్వేదానికి అలవాటు పడిపోయినట్టుంది.

ఇద్దరూ ఇద్దరే... తనని ఏవన్నా బతిమలాడతారేమోనని అతని లోలోపలి ఆశ... కాని అలా బతిమిలాడితే తను పొరపాటున

వాళ్ళని క్షమిస్తాడేమోననే భయంకూడా ఉంది.

"నాన్నా... ఆరోగ్యం జాగర్తగా చూసుకో.... ఎప్పుడన్నా తన్ను చూడ దల్చుకుంటే స్కూలు దగ్గరికిర్రా..."

రిక్షాలు కదిలాయి. అతను గేటు దగ్గరే నిలబడి వాళ్ళు కనుమరుగు అయ్యే వరకు చూసి లోపలికి వెళ్ళాడు. ఇల్లంతా బావురుమంటోంది. కూతురి ఆటపాటలు, శ్రీమతి ముగ్ధ మనోహరమైన మాటలు ఏంలేవు. ఆ ఇల్లు అలా శూన్యంలో నిలబడి పోయిన పనికిరాని ఉపగ్రహంలా ఉంది.

ఏం చెయ్యాలో తోచడంలేదు.

వంట చేసుకుందాం అనిపించి వంట గదిలోకి వెళ్ళాడు వేడి వేడి కూర, అన్నం, పప్పు ఉన్నాయి గిన్నెల్లో... ఎవరో ఒక్కసారి పదునైన శూలాన్ని గుండెలోకి దించినట్టు ఫీలయ్యాడు. తను భార్యని శారీరకమైన హింస పెట్టలేదుగాని, మానసికంగా ఎంతో భాధించాడు. అయితే ఆమె అన్నింటినీ క్షమించి తను వెళ్ళే ముందు వంటకూడా చేసివెళ్ళింది. ఆమె ఔన్నత్యం ముందు తనెంత ఆమె స్వర్గంలో ఉంటే తను పాతాళంలో దిగబడిపోయాడు.

కంచం పెట్టుకుని అన్నం కూర, పప్పు వేసుకుని భోజనానికి ఉపక్రమించాడు గాని ముద్ద దిగలేదు. చెయ్యి కడుక్కొని లేచి పోయాడు. వెళ్ళి మంచంమీద పడుకున్నాడు, అంతే ఆలోచనలు జోరీగల్లా ముసురుకున్నాయి. తను చేసింది తప్పా, ఒప్పా?

బంధువుల సంగతేమిటోగాని, మిత్రులు మాత్రం చాలా చీవాట్లు వేశారు, ఆ తర్వాత.

"నీ కూతురి భవిష్యత్తు దెబ్బతింటుందిరా బడుద్ధాయ్"

"భార్యని అమెరికాలో ఉంటున్న కూతురి దగ్గరికి పంపించి ఇక్కడ ఒంటరిగా ఉంటున్న భర్తలున్నారు"

"భర్త డబ్బు సంపాదన కోసం దుబాయ్ వెళ్తే ఇక్కడ ఒంటరిగా ఉంటున్న భార్యలున్నారు..."

అనుమానాన్ని అలా మనసులో పెంచ్చ వేస్తూ ఉంటే దానివల్ల భ్రమ పెరుగుతుంది. భ్రమ మనసుని నాశనం చేస్తుంది. నువ్వేం అనుకుంటున్నావో అదంతా నిజంగా జరుగుతున్నట్టు అనిపిస్తుంది. అది క్రమంగా ఉన్మాదానికి దారి తీస్తుంది. ఆ ఉన్మాదం జీవితాన్ని అభ్రంశం చేస్తుంది. అందుకని అనుమానం అనేది పూర్తిగా తప్పు, ఎంత మాత్రం దానికి మనసులో చోటివ్వకూడదు.

అతనికి ఏం చెయ్యాలో తోచక పాంటూ షర్టూ వేసుకుని స్కూటర్‌మీద బయులుదేరాడు, బార్‌కి.

తనమీద అనుమానం ఏవిటో అనుకుందామె, ఆశ్చర్యంగా.

తను బజారుకే వెళ్ళదు, ఇరుగు పొరుగువాళ్ళతో కాలక్షేపం కబుర్లు చెప్పదు. ఒంటరిగా సినిమాకి వెళ్ళదు. ఎవరితోనూ ఏం సంబంధాలు లేవు. సొంతంగా అద్దె ఇల్లు వెతుక్కోవడానికే వారం రోజులు పట్టింది తనకు. పదమూడేళ్ళు కాపురం చేసి ఒక కూతురు, కొడుకు పుట్టాక ఇంకా అనుమానం ఏంటని. రాజు కూడ మలేరియా వచ్చి చనిపోయాడు, ఉన్నది కూతురొక్కతే.

పదమూడేళ్ళ అనుబంధాన్ని ఆయన అంత తేలిగ్గా ఎలా మరిచిపోయారు?

పెళ్ళి చూపుల్లో చూసి, వెంటనే పెళ్ళి చేసుకోకుండా సంవత్సరం పాటు తనింటి చుట్టూ తిరిగిన మనిషికి ఇంత వజ్రపుకాఠిన్యం ఎలా వచ్చింది? ఎవరో ఏవో లేని పోనివి నూరి పోసుంటారు. అలా నూరిపోస్తే మాత్రం వాటన్నింటినీ నమ్మాలని ఎక్కడుంది? ఏవిటో ఈ మనిషి మనస్తత్వం అసలు అంతబట్టడం లేదు.

అవునూ, తమ ఇద్దరికి మాత్రమే తెలిసిన మధురానుభూతుల్ని ఇంత త్వరగా ఎలా మర్చిపోగలిగారు? ఆయనకోసం తను శుభ్రంగా స్నానం చేసి, ఆయనకిష్టమైన నీలంరంగు చీరె కట్టుకుని గేటు దగ్గర ఎదురుచూస్తూ గడిపిన క్షణాల్ని ఇంత త్వరగా ఎలా మరిచిపోగలిగారు?


ఆయన ప్రతినెలా ఫస్టు తారీఖున స్వీట్స్ తెచ్చి అక్కడ పడేస్తారుగాని, వాటిని తను బహుమతిగా భావించి, ఆనందించడం ఎలా మరిచిపోయారు?

కూతురికి జ్వరం వస్తే తెల్లార్లూ దాని దగ్గరే కూర్చుని తను దేవుణ్ణి ప్రార్థిస్తుంటే, ఆయన ఎగతాళిగా నవ్వడం, తను ఆయన్ని వాదించడం ఎలా మరిచిపోయారు?

కాలేజీనించి రావడం ఆలస్యమైతే,

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించుకొన్న తెలుగు కథ ఈనాడు వ్యాపార విలువలకు బలైపోతున్నదని, మంచి కథలకు కొరత ఏర్పడుతున్నదని కథకులు, కథా వేదికల వారూ గొడవ పెట్టేస్తున్నారు. నిజమే కావచ్చు కానీ, కథకులు ఆర్థిక ప్రలోభాలకు, అర్థంలేని ప్రచారకాంక్షకు అమ్ముడుపోకుండా తమ నిజాయితీని నిలుపుకుంటూ సమాజం పట్ల ఆర్తితో, అవగాహనతో రాసే కథకుల కథలకు 'ఆహ్వానం' పలికే పత్రికలు లేకపోలేదనే విషయం ముందు గుర్తించి, ఇటువంటి పత్రికలకు తమ సహకారం అందించటం ద్వారా తమ వంతు బాధ్యతను నిర్వర్తించమని కోరుతున్నాం.

—ఎడిటర్



స్కూటర్ మీద తనకు ఎదురొచ్చేవాళ్ళు... తను ఆయన ఆదుర్దా గమనించి చిరునవ్వు నవ్వితే బుంగమూతి పెట్టుకునే వాళ్ళు... ఆ సంఘటన ఎలా మరిచిపోగలిగారు?

కూతురు ఎప్పుడు నిద్ర పోతుందా అని ఆయన ఎదురు చూడ్డం, తను ఆయన ఆతృత చూసి నవ్వు కోవడం ఎలా మరచి పోగలిగారు? తను ఆయన కిష్టమైన సినిమాయే చూడటం, ఆయన కిష్టమైన కూరలే చేయడం, ఆయన కిష్టమైన చీరెలే కట్టుకోవడం, పొద్దున్నే లేవగానే తనని ఓ ముద్దు పెట్టుకోవడం, రాత్రివేళ పడకగదిలో తమ ఇద్దరి ఆతృత, నిట్టూర్పులు, ఆనందం, పారవశ్యం, ఘనీభవించిన క్షణాలు ఎలా మరిచిపోయారు?

తనప్పటికే చాలా శాంతంగా, నిదానంగా చెప్పింది. ఎవరో ఏదో అంటున్నారని అప్పుడెప్పుడో వందల ఏళ్ళనాడు అలనాటి శ్రీరామచంద్రుడు భార్యని వదిలేసినట్టు నువ్వూ వదిలేస్తావా! అనడిగితే అవును, అంతేనని ఎందుకన్నారు?

దీనివల్ల నువ్వు సాధించిందేవిటి? ఏంలేదు, నిజంగా ఏంలేదు. అప్పుడు శ్రీరాముడు సాధించింది ఏం లేదు, ఇప్పుడు నువ్వూ అంతే. ఆయన వాదనకి దిగినప్పుడు తను వాదించేదికాదు, ఊరికే వింటూ నిలబడిపోయేది, చాలా సార్లు కన్నీళ్ళు పెట్టుకుంది. ఆడవాళ్ళు వాదనకు దిగరు, కన్నీళ్ళు కారుస్తారు వాళ్ళ కన్నీళ్ళే వాళ్ళ వాదన.

ఎంత కలిసి మెలిసి ఉండేవాళ్ళం ఇలా ఎందుకైపోయాం? తన తప్పేవిటని ఒక్కటే. ఆయన కోరినప్పుడు శృంగార క్రీడకి రాక పోవడం... ఆయనకి రోజూకావాలి, తనకి అక్కర్లేదు. అదీ తగాదాకి మూలం. తన దగ్గరికి రావడంలేదంటే తనంటే ఇష్టం లేదని, బహుశా ఇంకెవర్నో ప్రేమిస్తూ ఉంటుందని భ్రమపడి, భ్రమని నిజమనుకుని దూరమై పోయారు.

భార్యా భర్తలు విడిపోవడం అనేంత దగుల్బాజీ పని లోకంలో ఎక్కడా ఉండదు. అది అమెరికా లోనైనా అంతే, ఇండియా లోనైనా అంతే.

"ఆ రోజు కాలేజీలో తనకో రిజిస్టర్డ్ లెటర్ వచ్చింది. తీసి చూస్తే ఏముంది? విడాకుల నోటీసు. ఫలానా సబార్డినేట్ మేజిస్ట్రేట్ ముందు ఫలానారోజున హాజరు కావాలని సారాంశం.

ఆ రాత్రి తనకి నిద్రపట్టలేదు. భర్త ఏదో రోజు తన దగ్గరికి మళ్ళీవస్తాడని అప్పటిదాకా ఉన్న ఆశ పూర్తిగా పోయింది. విడాకులు తీసుకున్నాడంటే వేరే పెళ్ళి ఉద్దేశం ఉండి ఉండొచ్చు. అలాంటి ఉద్దేశం లేకపోతే విడాకులతో పనేముంది? ఆమె కూతురికి చెప్పింది. అమ్మాయిది తెలిసీ తెలీని వయస్సు. విడిపోవడానికి, లీగల్ గా విడిపోవడానికి మధ్య తేడాగురించి తెలీదు. అహం అంది నిర్లిప్తంగా.

ఆ మర్నాడు అతను భార్య దగ్గరికి వెళ్ళాడు, ఇల్లు వెదుక్కుంటూ ఆమె కాఫీ ఇస్తే తిరస్కరించాడు. భోంచెయ్యండంటే అక్కర్లేదన్నాడు.

"నీకు విడాకులు ఇస్తున్నాను. భరణం ఎంత కావాలో అడుగు"

"నాకేంవద్దు... కోర్టు కొచ్చి అక్కడ చెబుతాను, నాకు నీతో కాపురం చేయడం ఇష్టమేనని"

"వద్దు నువ్వు రాకూడదు"

"మరి నోటీసువచ్చిందిగా"

"వచ్చినా రాకూడదు. నువ్వురాకపోతే ఎక్స్‌పార్టీ డిక్రీ అవుతుంది. వచ్చావంటే మాత్రం బావుండదు. భరణం కావలంటే అడుగు, ఇస్తాను."

"నాకొద్దు.... చిన్నదో పెద్దదో ఉద్యోగం ఉంది, ఉన్నది ఒక్కతే కూతురు, ఎలాగోలా బతక్కపోం."

"అయితే నాకు మాత్రం నీకు కొంత డబ్బిద్దామని ఉంది"

"ఇవ్వదలుచు కుంటే దానిపేరున బ్యాంకులో వేయండి."

"సరే నీ ఇష్టం... కోర్టుకి మాత్రం రావద్దు.... వస్తాను" వెళ్ళిపోయాడతను.

సంసారం నాశనమయ్యాక ఇంకా మనోవర్తి ఎందుకు? అనవసరం.... ఆమెకి ఒక్కసారిగా ఏడుపు ముంచుకొచ్చింది.

ఏమిటీ జీవితం? ఎందుకోసం? ఎవరికోసం? చుట్టూ అంధకారం తప్ప శత సహస్ర యోజనాల దూరంలో కూడా కాంతి రేఖ కనిపించడంలేదు. ఇప్పుడేం చెయ్యాలి? విడాకులు ఇచ్చారంటే ఆయన హృదయం కఠినాతి కఠినంగా మారిపోయినట్టే.... ఆమెకు ఎక్కడలేని నీరసం ముంచుకొచ్చింది.

హాయిగా అక్కడెక్కడో మారుమూల ఉద్యోగంచేస్తూ కాలక్షేపం చేసేదాన్ని బలవంతంగా రాజీనామా చేయించాడు. ఎందుకు? ఇక్కడి కొచ్చాక ఈ తగాదా లెందుకు? విడిపోవడం ఎందుకు? విడాకులు ఎందుకు? ఎందుకలా జరుగుతోందని ఎవర్ని తిట్టి ఏంలాభం? అంతా అయిపోయాక!

అతనిపరిస్థితీ ఇదే విధంగాఉంది. బంధువులు, మిత్రులు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోతున్నాడు.

"విడాకులు ఎందుకిచ్చావ్?" ఒక సన్నిహితమిత్రుడు అడిగాడు.

"విడిపోయేటప్పుడు చట్ట బద్ధంగా విడిపోవాలని"

"నాక్కావాల్సిన జవాబు ఇదికాదు, ఏ కారణం మీద విడాకులు ఇచ్చావని"

"మా ఇద్దరి మనస్తత్వాలు వేరు, అభిరుచులువేరు, అభిప్రాయాలు వేరు.... క్షణం పడటం లేదు" అన్నాడతను తన అనుమానరోగం గురించి చెప్పకుండా.

"పోనీ నీ భార్య నీ అభిప్రాయాలు ఒప్పుకోనంత మాత్రాన విడాకులు ఇవ్వడం అనవసరం... షియర్ వేస్టేజ్ ఆఫ్ టైమ్ అండ్ ఎనర్జీ.... మనిషన్నాక ఇంటిగ్రిటీ ఉండాలి.. దేశంలో ఇన్ని కోట్లమంది భార్యాభర్తల అభిప్రాయాలు ఒకే రకంగా ఉన్నాయనా? లేవు... సర్దుకు పోవడం నేర్చుకోవాలి గాని, విడాకులు పరిష్కారం కాదు...."

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు?"

"వెళ్ళి ఆమె దగ్గరే ఉండు.... అదొక్కటే పరిష్కారం."

అతను క్రమంగా సత్రం భోజనం, మఠం నిద్ర పద్ధతికి దిగాడు. రాత్రిపూట భోజనం లేదు, ఉపవాసమే విడాకుల డిక్రీ కూడా వచ్చింది.

బంధువర్గం సంబంధాలు చూడడం ప్రారంభమైంది. అతను రెండు మూడు పెళ్ళి చూపులకు కూడా వెళ్ళాడుగాని ఎవర్నీ చేసుకోలేదు, ఎవరికీ కనీసం మాట కూడా ఇవ్వలేదు. ఒకే ఒక్క ప్రశ్నకి

'ఆహ్వానం' ప్రచురించే విలువైన క్రొత్తకథల విశ్లేషణలో పాఠకుల్ని, రచయితల్ని పాల్గొనవలసిందిగా కోరుతున్నాం. తమ అభిప్రాయం సంక్షిప్తంగా, సమీక్షాత్మకంగా రాసి పంపితే ఎన్నిక చేసిన వాటిని ప్రచురించటమే గాక 50రూ. పారితోషికం కూడ పంపుతాం. --ఎడిటర్

అతను జవాబు చెప్పలేకపోతున్నాడు. నీ దగ్గరికే రాని ఆమె ఇంకొకడి దగ్గరికి ఎలా వెళ్తుందని? తనంటే భయం ఇన్నేళ్ళు సంసారంచేసినా......

తన కోసం గుమ్మంలో నిరీక్షించే ఆమె, తనకు వంట్లో బాగా లేకపోతే అమితంగా ఆదుర్దా పడే ఆమె, కష్టంలో, సుఖంలో ఇన్నేళ్ళనుంచి కలిసివున్న ఆమె, ఎప్పుడన్నా మంచి జోకు పేలిస్తే అందంగా నవ్వే ఆమెని ఎలా మర్చిపోయాడు తను? తను చేసిందంతా తప్పు, తప్పు, తప్పు.

అయితే ఇప్పుడే మొహంతో వెళ్ళాలి! అసహ్యంగా ఉండదూ. తనని మరీ పురుగుని చూసినట్టు చూడదూ? చూస్తే చూడనీ, తిడితే తిట్టనీ, ఆమె ఇంటికి వెళ్ళి పోవాలి... అయితే అతను వెంటనే వెళ్ళి పోలేదు. ముందు రెండు, మూడు సార్లు వెళ్ళి మాట్లాడివస్తే తర్వాత నిదానంగా వెళ్ళొచ్చు. అతను స్కూలుకి వెళ్ళి కూతుర్ని బైటికి పిలిచి మాట్లాడాడు. అమ్మాయి మొహంలో ఆనందం చూసి సిగ్గుపడ్డాడు. కనీసం తన కూతురి కోసమైన విడాకులు ఇవ్వకుండా ఉండాల్సింది....

"అమ్మ ఎలా ఉంది?"

"బాగానే ఉంది"

"ఎప్పుడన్నా నన్ను గుర్తు చేసుకుంటుందా?"

"రోజుకి ఫిఫ్టీ టైమ్సు..... రాత్రి పూట నిద్రపోవడంలేదు"

"సరే, నేను మీ దగ్గరికి వస్తాను...."

"వచ్చెయ్ నాన్నా..... నువ్వింట్లో లేకపోతే ఏం తోచడంలేదు.

ఈ ఆరునెలల్లో నేను ఒక్క సినిమా కూడా చూడలేదు తెల్సా?

కొత్త పార్కు బ్రహ్మాండంగా ఉందిట. మా ఫ్రెండ్స్ అందరూ చూసొచ్చారు. నేనొక్కదాన్నే చూడంది.' '

"నేను తీసుకువెళ్తాలే....."

"అమ్మనీ నన్నూ ఇద్దర్నీ తీసుకెళ్ళాలి....."

"ఏం.... గారంటీగా"

తండ్రి కనుమరుగయ్యేదాకా అమ్మాయి అక్కడే నిలబడి చూసి, లోపలికి వెళ్ళింది.

వారంరోజులు భారంగా గడిచాయి. అతనో నిర్ణయానికి వచ్చిన వాడిలా రిక్షాలు పిలిచి, ఇంట్లో మిగిలిన సామాను రిక్షాలో వేసి, స్కూటర్‌మీద భార్య కూతురు ఉంటున్న ఇంటికి వెళ్ళాడు.

వాళ్ళిద్దరూ నవ్వు మొహాలతో ఎదురొచ్చారు.

"వచ్చారా.... మీకోసమే ఎదురు చూస్తున్నాం....."

"నేను నీ సామాన్నంతా లోపల పడేస్తాను నాన్నా"

ఆమె సామానంతా జాగ్రత్తగా సర్దింది.

"రాత్రి ఏ వేళప్పుడు భోంచేశారో, వెంటనే వంటచేస్తాను. స్నానంచేసి రండి...."

"నాన్నా, కారమ్స్ ఆడుకుందామా?"

"ఓ యస్...."

ఇద్దరూ చాలాసేపు కారమ్స్ ఆడారు. అతను భోంచేసి, వక్కపొడి నములుతూ భార్యదగ్గరికి వెళ్ళాడు.

"చూశారా నన్నుమీరు వెళ్ళిపొమ్మంటే వెంటనే వచ్చేశాను. నేను మాత్రం మిమ్మల్ని అలా అనడం లేదు."

"ఎందుకని?"

"స్త్రీ ఔన్నత్యంముందు మగాళ్ళందరూ చిన్న పిల్లలే. ఎంత చదివినా, ఎన్ని బిరుదులు, సన్మానాలు చేయించుకున్నా, ఎంత కీర్తి ప్రతిష్ఠలు పెంచుకున్నా, ఎన్ని విజయాలు సాధించినా"

అవును నిజమే, తను వచ్చినప్పుడు ఆమె 'వెళ్ళిపో' అనలేదు.

ఆమె ఎక్కడ? తనెక్కడ?


సిగ్గుపడ్డాడతను.

కలలకీ, ఆదర్శాలకూ వయసుంటుందా? వుంటుంది. మనిషికి భౌతిక జీవితంతో సంబంధం పెరిగినకొద్దీ అంతర్గత విలువలు వెనక్కి తగ్గుతాయి. అప్పటినుంచీ కలలూ, ఆదర్శాలనేవి తెరవెనక్కి జారి, లోపలి అసలు మనిషి తెరముందుకొస్తాడు. మానవ సంబంధాల్లో మానవీయత లోపించి వ్యాపారమే మిగుల్తుంది. విలినమూర్తి కథ 'మంచుబొమ్మ' ఈ చేదు నిజానికి ప్రతిబింబం.

## స్ఫూర్తి కథలకి ప్రతిస్పందన

# వ్యాపార బంధాల విశ్వరూపం!

ఈ కథలో కనిపించే మూర్తి మనలోనే ఒక పాత్ర లేదా మనమే! ఈ కథలో వినిపించే ఆర్తి చెరిగి పోతున్న ఆదర్శానిది! పద్మ ఒక మరిచి పోలేని పాత్ర. ఆమె జీవన పరిస్థితులు మారాయి తప్ప ఆమె మారలేదు. ఒకప్పుడు ఆమె అక్షరాల ముత్యాలు ఏరుకొని కోటీశ్వరుడవుదామనుకొన్న మూర్తి ఒక అవసరం వచ్చి పదివేలడిగితే ఎన్ని నాటకాలాడ్డాడో




చదువుతున్నంతసేపూ చాలా అసహ్యాన్ని కలిగిస్తుంది. మూర్తి పాత్ర గురించి రచయిత చెప్పకుండానే చాలా విషయాలు చెప్పారు. మూర్తి మానసిక ప్రపంచంలో జరిగే సంభాషణలో మూర్తి మనస్తత్వం నిలువుటద్దంలో మాదిరిగా కనిపిస్తుంది.

కొన్ని జీవితాలలో ఆదర్శం అనేది ఒక వయసు దాటాక చేజారిపోతుంది. ప్రేమా, స్నేహం, మంచీ మొదలైనవన్నీ ఒక 'రొమాంటిక్' స్వప్నంగా మిగిలిపోతాయి తప్ప జీవితంలో అనుసరించడానికి పనికిరావు. మూర్తిది అలాంటి జీవితం! కాలేజీ రోజుల్లో ఏదో కవిత్వం రాసినట్టు విలువలనేవి అతనికి తాత్కాలికం వ్యాపార ప్రపంచంలో అతనొక మరబొమ్మగా మిగిలిపోతాడు. పద్మ అతను అందుకోలేని దూరంలోనే వుండిపోతుంది!?

--అఫ్సర్